806) గుండక్రియ

ప॥ దాచుకో నీపాదాలకుదగ నే జేసినపూజ లివి। పూచి నీకీరీతిరూపపుష్పము లివి యయ్యా॥

చ॥ వొక్క సంకీర్తనె చాలు వొద్దికైమమ్ము రక్షించగ। తక్కినవి భాండారాన దాచి వుండనీ।
వెక్కసమగునీ మము వెలసులభము ఫల మధికము। దిక్కై నన్నేలితి విక నవి తీరనినాధనమయ్యా॥

చ॥ నానాలికపైనుండి నానాసంకీర్తనలు। పూని నాచే నిన్ను బొగడించితివి।
వేనామాలవెన్నుడా వినుతించ నెంతవాడ। కానిమ్మని నాకీపుణ్యము గట్టితి వింతేయయ్యా॥

చ॥ యీమాట గర్వము గాదు నీ మహిమే కొనియాడితిగాని। చేముంచి నాస్వాతంత్ర్యము చెప్పినవాడగాను।
నేమాన బాడేవాడను నేరము లెంచకుమీ। శ్రీమాధవ నే నీదాసుడ శ్రీవేంకటేశుడవయ్యా॥